AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.16/2023/SP/TS** **Date: 27-04-2023**

ఆత్మీయ జిల్లా/ కార్య నిర్వాహక అధ్యక్షులకు,

ప్రేమపూర్వక సాయిరాం.

శ్రీ సత్యసాయి విద్యాజ్యోతి కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో అనేక జిల్లాలలో ఎంపిక చేసిన పాఠశాలలను దత్తత తీసుకొని, సమగ్ర అభివృద్ధికి సేవాకార్యక్రమాలని నిర్వహిస్తూ వస్తున్న విషయం తెలిసినదే. కోవిడ్ కాలంలో, అనంతర కాలంలో కొన్ని జిల్లాల వారు ఈ సేవా కార్యక్రమాన్ని పునరుద్ధించ లేకపోయారు.

స్వామివారు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన ఎడ్యుకేర్ కార్యక్రమ అంతర్భాగంగా ఉన్న విద్యాజ్యోతి కార్యక్రమాన్ని తిరిగి పునరుద్ధించడానికి రాష్ట్ర సమన్వయకర్తగా శ్రీ రామకృష్ణ గారిని నియమించడం జరిగింది.

వీరికి అనుబందంగా, జిల్లాలలో శ్రీ సత్యసాయి విద్యాజ్యోతి కార్యక్రమ నిర్వహణ చూచుటకు ఒక సమన్వయకర్తను జిల్లా అధ్యక్షులు గుర్తించి, రాష్ట్ర అధ్యక్షుల అనుమతితో వారికి బాధ్యతలు తెలియజేయవలసిందిగా సూచన.

బెంగుళూరులోని శ్రీవారి ఆశ్రమం బృందావనంలో **21** మే **2023** న నిర్వహించబోవు విద్యాజ్యోతి ప్రాంతీయ సదస్సులో రాష్ట్ర విద్యావిభాగ సమన్వయకర్తలు, రాష్ట్ర యువజన సమన్వయకర్తలు, రాష్ట్ర విద్యాజ్యోతి సమన్వయకర్తలు, జిల్లా విద్యావిభాగ సమన్వయకర్తలు, జిల్లా విద్యాజ్యోతి సమన్వయకర్తలు హాజరు కావాల్సి ఉంటుంది.

కనుక విద్యాజ్యోతి నిర్వహణలో ఉన్న అన్ని జిల్లాలలో సమన్వయకర్తలను వెంటనే ప్రతిపాదించి, రాష్ట్ర అధ్యక్షుల అనుమతితో బాధ్యతలు అందజేయవలెనని జిల్లా అధ్యక్షులకు సూచన.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు